అనుదినం... జనస్వరం

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

08 పేజీలు | ఆదివారం 27 ఆగస్టు 2023 | www.navatelangana.com

ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

• గిరిజన సంఘం డిమాండ్

3లో...

మన్యంలో పుట్టి మహానగరం వరకూ

ఉద్యమాలను నిర్మించిన పీవీ



• విద్యార్థి యువజన ఉద్యమాల దిక్సూచి • నేడు పీవీ శ్రీనివాస్ సంస్మరణ సభ

మన్యంలో పుట్టి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై ఏజెన్సీ నుండి మహానగరం వరకు విద్యార్థి యువజన ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన పీవీ శ్రీనివాస్ ప్రస్థానంపై నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం. 18-1-1974 సంవత్సరంలో పునుగు పార్టీ కృష్ణారావు-పున్నమ్మ దంపతులకు జన్మించిన పునుగుపాటి వెంకట శ్రీనివాస్ నర్సరీ నుండి పదవ తరగతి వరకు భద్రాచలం పట్టణంలోని కుర్రాడు గుట్ట జడ్పీ హైస్కూల్ నందు విద్యనభ్యసించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి పట్టభద్రులయ్యారు. విద్యార్థి దశలోనే వామపక్ష భావాలతో కలిగి స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ఎఫ్ఐ ఉద్యమాలకు ఆకర్షితులైన పివి శ్రీనివాస్ ఇంటర్ మీడియట్లోనే ఎస్ఎఫ్ఐ పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ ద్వితీయ సంవత్సరంలోనే ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ రోజుల్లో జరిగే విద్యార్థి ఎన్నికలలో ఓటమంటూ ఎరుగకుండా ఎస్ఎఫ్ఐని గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన పీవీ ఎంతోమంది విద్యార్థులను ఉద్యమ బాటలో పయనించేలా ప్రోత్సహించారు.

▸ వివరాలు 6లో...

ఆ గట్టు మాదే ఈ గట్టు మాదే

అధికార పార్టీలో ఐక్యత రాగం 3లో...

సమాజహితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

3లో...



ముంపు బాధితులకు ప్రత్యామ్నాయం చూపించాలి

8లో...

కల్లూరులో మట్టా పర్యటన

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని పాయపూర్ గ్రామానికి చెందిన పోలేటి శ్రీను, జమలమ్మ కుమార్తె వధువు ఉమ, వరుడు అనిల్ వివాహ వేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నూతన దంపతులను ఆశీర్వదించారు. లింగాల గ్రామంలో తేళ్లూరి ఏసు, శిరోమణి కుమార్తె యశోద - ఆనందల వివాహ కార్యక్రమంలో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు వెన్నవెల్లి సర్పంచ్ శ్రీమన్నారాయణ, తోటకూర శేషగిరిరావు, కేవీఆర్, ఎస్‌టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా శివ నాయక్, ఏనుగు సత్యం బాబు, మంగపతి, ఉస్మాన్, తురాబ్ ఆలీ, మైనారిటీ నాయకులు బాజీ, దేవరపల్లి శ్రీను, బత్తుల రాము, నల్లగట్ల పుల్లయ్య, రేపాకుల రామకృష్ణ, వసంత రావు, మారతి వీరయ్య, పంతులు, భూక్య కృష్ణ, బాజీ, గోపి, శ్రీను, రామకృష్ణ, రవి, రాములు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మశాలి శంఖారావం గోడ పత్రిక ఆవిష్కరణ

3న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలో శనివారం చలో హైదరాబాద్ పద్మశాలి శంఖారావం గోడ పత్రికను తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి మాట్లాడుతూ.. సెప్టెంబరు 3న కొండాలక్ష్మణ్ బాపూజి ప్రాంగణం సరూర్ నగర్ హైదరాబాద్ ఇండోర్ స్టేడియంలో మధ్యాహ్నం 12 గంటలకు పద్మశాలి శంఖారావం సభ ప్రారంభమవుతుందని కావున ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పద్మశాలి కుల బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పెండెం జనార్దన్, కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, పిల్లలమర్రి కొండలరావు, గుడ్ల శీను చందా వీరభద్రం, రచ్చ శ్రీనివాస్, పారుపల్లి సత్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, పెంటి వెంకటేశ్వర్లు, జి.వి.ఆర్, కురాపాటి సతీష్, వేణు, వరప్రసాద్, శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు పారితోషికాలను పెంచాలి

నవతెలంగాణ-బోనకల్

ఆశా వర్కర్లకు పారితోషికం రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు సీఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుంచి ఆశా వర్కర్ల పని చేస్తున్నారన్నారు. రిజిస్టర్లు రాయటం, సర్వేలు చేయటం, ఆన్లైన్ పనిచేయటం, బిపి, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న అన్ని రకాల మందులను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారన్నారు. 32 రకాల రిజిస్టర్లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని, క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని, ఆశాలకు ప్రసూతి సెలవులపై సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు రామిణ సరోజిని, లీలావతి, వంగల దుర్గ, వి.రమాదేవి, నక్కల నారాయణమ్మ, ఉష, పద్మ, గద్దె తులసి, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుపమ్మకు పలువురు నివాళి

నవతెలంగాణ-నేలకొండపల్లి

మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామ మహాజన సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు (సూర్య దినపత్రిక విలేకరి) వడ్లమూడి వెంకటేశ్వర్లు మాతృమూర్తి శనివారం మాతృవియోగం కలిగింది. వెంకటేశ్వర్లు మాతృమూర్తి వడ్లమూడి తిరుపమ్మ(96) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ కమిటీల నాయకులు తిరుపమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తిరపమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు పగిడికత్తుల వీరయ్య మాదిగ, తోళ్ళ వెంకన్న మాదిగ, రాజేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూర నాగరాజు ఉన్నారు.

పోట్రు సీతారాజ్యం మృతికి నివాళి

నవతెలంగాణ-కల్లూరు

కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు సీతారాజ్యం శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోట్రు శ్రీనివాసరావు, పోట్రు అర్జున్ రావు, కొలికపోగు కృష్ణ, కార్లర్ రంగారావు, యస వెంకటేశ్వరరావు, మట్టూరి జనార్దన్, కాటేపల్లి కిరణ్ కుమార్, మద్దిబోయిన నాగరాజు, మద్దినేని లోకేష్, గంధం చిరంజీవి, ప్రహలాదు, హనుమాన్ తండా సర్పంచ్ ధారావత్ మోహన్, చందు నాయక్, లక్ష్మణ్ నాయక్, నేపాల్ నాయక్, చంటి, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

గత ఏడాది మురిపించి -ఈ ఏడాది మరిపించింది

- యువత, చిరు వ్యాపారులు, చిన్న, మధ్య తరగతి వర్గాల ఆసక్తి
- బోనకల్ 4 వైన్ షాపుల ఆదాయం రూ 5.40 కోట్లు
- స్థానిక ఖమ్మం బస్టాండు సెంటర్ ప్రాంతం నుంచి 200 దరఖాస్తులు
- పోతే రెండు లక్షలు - వస్తే కోటి రూపాయలు



నవతెలంగాణ - బోనకల్

క్రితం సారి జరిగిన వైన్ షాప్ టెండర్లలో బోనకల్లు వాసులకు వ్యక్తిగతంగా ముగ్గురికి షాపులు దక్కాయి. ఆ స్ఫూర్తితో ఈ ఏడాది పెద్ద ఎత్తున యువత, చిన్న, చిన్న కారు, మధ్యతరగతి వర్గాలు, చిరు వ్యాపారులు, వ్యాపారులు వైన్ షాప్ టెండర్లపై ఆసక్తి చూపారు. కేవలం స్థానిక ఖమ్మం బస్టాండ్ ప్రాంతం నుంచే 200 దరఖాస్తులు వైన్ షాపుల కోసం వేశారు. బోనకల్ మండలంలో నాలుగు వైన్ షాపులు ఉన్నాయి. ఇందులో రెండు ఎస్సీలకు, రెండు జనరల్ కు రిజర్వ్ చేయబడ్డాయి. ఈ నాలుగింటిలో ఒకటి మాత్రమే బోనకల్లు వాసులకు దక్కింది. మిగిలిన మూడు ఆంధ్రప్రదేశ్ వాసులకు దక్కినట్లు సమాచారం. నాలుగు షాపులకు గాను రూ.5.40 కోట్లు దరఖాస్తుల ద్వారా ఆదాయం వచ్చినట్లు సమాచారం. అయితే మండలంలో గల ఈ నాలుగు వైన్ షాపులతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో వైన్ షాపుల కోసం బోనకల్ మండలం నుంచి సుమారు 400 మంది దరఖాస్తులు చేశారు. మండల పరిధిలోనే చిరునోముల గ్రామం నుంచి పదిమంది యువత కలిసి ఐదు షాపులకు దరఖాస్తులు వేశారు. మండల కేంద్రంలోని చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన ఓ మత్స్య పారిశ్రామిక వ్యాపారి ఏకంగా 25 షాపులకు టెండర్లు దాఖలు చేశాడు. కానీ ఒక్క షాపు కూడా అతనికి రాలేదు. అదేవిధంగా మండల కేంద్రంలోని గిరి గిరి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తి 24 షాపులకు టెండర్లు వేయగా ఒక్క షాపు కూడా రాలేదు. గతంలో ఇతనికి ఓ షాపు తగలడంతో మరల ఆశతో టెండర్లు వేశాడు. కానీ ఈసారి నిరాశే ఎదురయింది. అదేవిధంగా ఓ వ్యాపారి తన కుటుంబంలోనే ఐదుగురు వ్యక్తులతో 5 షాపులకు టెండర్లు వేశాడు. కానీ ఒక్క షాపు కూడా దక్కలేదు. మండల కేంద్రంలో చిరు బజ్జీల వ్యాపారి కూడా ఓ షాపుకు టెండర్ వేశాడు. కానీ అతనికి కూడా దక్కలేదు. బిల్డింగ్ మేస్త్రీలు, సన్న, చిన్నకారు వృత్తులు చేసుకునేవారు సైతం వైన్ షాపుల కోసం టెండర్లు వేశారు. కానీ ఏ ఒక్కరికి కూడా దక్కలేదు. గతంలో బోనకల్ బ్యాంకులో పనిచేసే వ్యక్తికి వరుసగా రెండుసార్లు వైన్ షాపులు దక్కాయి. అదేవిధంగా బోనకల్ గ్రామానికి చెందిన ఓ మహిళకు మరో వ్యక్తికి క్రితం సారి జరిగిన టెండర్లలో వైన్ షాపులు దక్కాయి. దీంతో ఆశతో అనేకమంది అప్పులు చేసి, కూలి పనులు చేసుకొని సంపాదించిన డబ్బుతో టెండర్లు వేశారు. అనేకమంది ఎన్నో ఆశలతో టెండర్లు వేసినప్పటికీ బోనకల్లు మండలం నుంచి ఒక్కరికి కూడా వైన్ షాపు దక్కలేదు. గతంలో బోనకలకు వైన్ షాపులు తగ్గటంతో పాటు ప్రస్తుతం రెండు సార్వత్రిక ఎన్నికల రానుండటంతో పెద్ద ఎత్తున వైన్ షాప్ కు ఆసక్తితో టెండర్లు వేశారు. గతంలో సిండికేట్ గా వేసిన వారందరికీ షాపులు దక్కగా ఈసారి వారందరికీ మొండి చెయ్యే మిగిలింది. ప్రతిసారి సిండికేట్‌గా, విడివిడిగా టెండర్లు దాఖలు చేసిన బోనకల్లు మండల వాసులకు ఎక్కడో ఒక చోట షాపులు దక్కేవి. కానీ ఈసారి టెండర్లు వేసిన ప్రతి ఒక్కరికీ మొండి చేయి మిగిలింది. అయితే ఇది ఇలా ఉండగా పెద్ద పెద్ద వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి టెండర్లు దాఖలు చేయగా వారికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో షాపులు దక్కటం విశేషం.

ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

- సెప్టెంబర్ లో గిరిజన జాతీయ మహాసభలు
- తెలంగాణ గిరిజన సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం



నవతెలంగాణ - కూసుమంచి

జిల్లా గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సంఘం సీనియర్ నాయకులు హలావత్ బాసు నాయక్ అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో, ఆయన మాట్లాడుతూ... దేశంలో గిరిజన తెగలకు బీజేపీ ప్రమాదం పొంచి ఉన్నదని గిరిజన తెగలు ఐక్యంగా ముందుకు సాగి హక్కులు నిలబెట్టుకోవాలని కోరారు. సెప్టెంబర్ రెండో వారంలో తమిళనాడులో జరుగు గిరిజన జాతీయ మహాసభలలో అన్ని తెగలను కలుపుకొని దేశవ్యాప్త గిరిజన సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు, గిరిజన బంధు ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఇప్పటికి అమలు చేయకపోవడం సరైనది కాదని, వెంటనే గిరిజన బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో గిరిజన సమస్యలపై త్వరలో గిరిజన డిక్లరేషన్ విడుదల చేస్తామని గిరిజనులు మోసగించే పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మండల కేంద్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసి, సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం పాలేరు నియోజకవర్గం కన్వీనర్ మూడ్ గన్యా నాయక్, నేలకొండపల్లి మండల కార్యదర్శి గుగులోత్ వీరు నాయక్, మండల నాయకులు హలావత్ చాంప్లా నాయక్, మంగ్యా నాయక్, శ్రీనివాసరావు రాందాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలి

శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్



నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ప్రజాస్వామ్యంలో ఓటు పునాది అని, ఎన్నికలపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక మమత హాస్పటల్ రోడ్ నందు గల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం ఎన్నికల అవగాహనపై విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. పాఠశాల మాక్ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడుతుందని, రాజ్యాంగ బద్ధంగా నిర్వహించబడే ఎన్నిక సమాజంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని, మంచి నాయకులను ఎన్నుకోవడం ద్వారా సమాజానికి ఎలాంటి మేలు జరుగుతుందో వివరించారు. డబ్బుకి, మద్యానికి ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని, అవగాహన కల్పించడానికి పాఠశాల స్థాయిలోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం. చేతన్, ఆర్.ఐ. జయప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్. శర్మ రాజు కుమార్ జోషి, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, డీన్స్, కె.వి.ఆర్. రాజశేఖర రెడ్డి నవీన్, లక్ష్మీనరసింహ, నరేష్, హిమబిందు, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



వృక్షాలు ప్రాణవాయువును అందిస్తాయి

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మనం నాటే ప్రతి ఒక మొక్క మానవాళి మనుగడకు ప్రాణవాయువును అందిస్తాయని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. ఎర్రుపాలెం గురుకుల పాఠశాల ఆవరణలో శనివారం ఎంపీడీవో బి.శ్రీనివాసరావు గ్రామ పంచాయతీ సర్పంచ్ మొగిలి అప్పారావు, గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కనక దుర్గలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను అమలు చేసే విధంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ దేవరకొండ అనిల్ కుమార్, ఎంపీఓ శ్రీలక్ష్మి, ఏపీవో నాగరాజు, బాజీ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆ గట్టు మాదే ఈ గట్టు మాదే





అధికార పార్టీలో ఐక్యత రాగం

నవతెలంగాణ-కొణిజర్ల

రంగ స్థలం సినిమాలో ఆ పక్కన ఉంటావా నాగన్న ఈ పక్కన ఉంటావా నాగన్న అనే పాటలా కాకుండా రెండు పక్కల మేమే ఉంటాంటూ రంగస్థలంలోని పాటను మైమరిపించేలా ఉంది. నియోజకవర్గంలోని అధికార పార్టీ నాయకుల వ్యవహార శైలిపై నవతెలంగాణ ప్రత్యేక కథనం... వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన బీఆర్ఎస్ అభ్యర్థులను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రోజు నుంచి వైరా నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారాయి. ప్రస్తుత ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్‌ని కాదని మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్‌కి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ కేటాయించడంతో నియోజకవర్గంలో ఉన్న అధికార పార్టీ నాయకులు అవకాశవాద రాజకీయ నాయకుడిలా మారేలా చేసిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే పార్టీలో ఉంటూ వస్తున్న ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేల మధ్య నిన్నటి వరకు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉన్న పరిస్థితి అందరికీ తెలిసిందే. ఉప్పు నిప్పులా ఉండేవారిద్దరూ ప్రస్తుతం ఐక్యతరాగం పాడుతుండటంతో రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా ఆలోచిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాములు నాయక్ తన అనుచరులతో క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టి అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహిస్తానని పేర్కొనడం, అదేవిధంగా మరోవైపు వైరా బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ శుక్రవారం ర్యాలీ అనంతరం వైరా రింగ్ రోడ్డు వద్ద మాట్లాడుతూ బావ రాములన్న ముందు ఉండి నడిపించాలని పిలుపునివ్వడంపై నియోజకవర్గ స్థాయిలోని ఇరువురి వద్ద ఉన్న కీలక, ద్వితీయ శ్రేణి నాయకులు ఇదేంటని ఆశ్చర్యంగా గమనిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వర్గీయులు మాజీ ఎమ్మెల్యే వర్గీయులు నిన్న మొన్నటివరకు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొని ఇప్పుడు కలిసి పనిచేయడం అంటే కొంచెం కష్టంగానే ఉందని, ఇంకా ఎన్నికలకు సమయం ఉంది కాబట్టి, ఏదైనా జరగవచ్చని గుసగుసలాడుతున్నారు. ఇదిఇలా ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రభుత్వాన్ని రద్దు చేయకుండానే ముందుగానే అభ్యర్థులను ప్రకటించారు. ఇంకా ఎన్నికలకు రెండు నుంచి మూడు నెలల సమయం ఉంటుందని, ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేని అవమానించి నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొనడం పై నియోజకవర్గ ప్రజలు ముక్కున వేలుసుకుంటున్నారు. దీంతో ఎమ్మెల్యే రాములు నాయక్ ఇచ్చిన ప్రతి పిలుపులో నిజాయితీగా పనిచేసిన కొంతమంది నాయకుల పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా మారింది. ఎమ్మెల్యే సిట్టింగ్ సీటు తనకే కావాలని గట్టిగా ఎందుకు పట్టుబడ్డలేదని, ఇప్పుడు మేము గ్రామాల్లో రాజకీయాలు ఎలా చేయాలని ఎమ్మెల్యేతో మొరపెట్టుకొని తలలు పట్టుకుంటున్నట్లు సమాచారం. సినిమాలలో మాదిరిగా చాలా సింపుల్‌గా ఒకే పార్టీ అయినప్పటికీ ఉన్న ఎమ్మెల్యేని కాదని మాజీ ఎమ్మెల్యేకి మద్దతు ఇవ్వడం నూతన రాజకీయ విధానాలకు నియోజకవర్గ నాయకులు తెరలేపారా లేదా అవకాశం కోసం ఎదురుచూస్తున్నారా అనేది ఎన్నికల ఫలితాల వరకు వేచిచూడాల్సిందే. అదే విధంగా ప్రస్తుతం నియోజకవర్గంలో అధికార పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను ప్రజలంతా ఆసక్తిగా గమనిస్తూనే ఒకే వరలో రెండు కత్తులు ఇముడుతాయాంటూ ఆసక్తిగా గమనిస్తున్నారు.

అక్షిత చదువుల కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ కామేపల్లి

కేవీవీ (కొరిపల్లి వెంకయ్య వెంకటమ్మ వేద సన్నిహిత) మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కనకపుడి మహేష్ అనూష కూతురు అక్షిత చదువుల కోసం కేవీవీ ట్రస్ట్ ద్వారా చైర్మెన్ కొరిపల్లి శ్రీనివాస్ "దళిత రత్న" రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. బుక్స్ యూనిఫామ్ కొని బాగా చదివించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా ఎం.హెచ్.డి జిల్లా అధ్యక్షులు దూపెల్లి శ్రీను మాదిగ, అధికార ప్రతినిధి సకుర్తి కోటేశ్వరరావు మాదిగ, ప్రచార కార్యదర్శి కనకపూడి వీరస్వామి మాదిగ, ఎమ్‌హెచ్‌డి జిల్లా నాయకులు నంద్రు వెంకన్న మాదిగ, పాల్గొన్నారు.

15వ బెటాలియన్‌లో ఘనంగా హరితహారం

నవతెలంగాణ-సత్తుపల్లి రూరల్

15వ ప్రత్యేక పోలీసు పటాలం బి.గంగారం, సత్తుపల్లి నందు ఘనంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాలపు సహాయ దళాధిపతులు యం.ఉదయ్ భాస్కర్ రావు పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పర్యావరణాన్ని పెంపొందించే క్రమంలో మొక్కలను నాటడం, పెంచడం అనేది అత్యంత ముఖ్యమని చెప్పారు. ఇటువంటి గొప్ప కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పటాలపు సహాయ దళాధిపతులు ఆర్.నాగేశ్వర రావు, యం.శ్రీనివాసరావు, ఎంపీపీ దొడ్డ హైమావతిశంకర్రావు, గంగారం గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యం.బాబు అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్, ఏపీవో బాబు రావు, దొడ్డ శంకర్రావు పటాలపు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు పటాలపు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా జయంతి వేడుకలు

నవతెలంగాణ - ఎర్రుపాలెం

మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో గల బాలాజీ భవన్ వృద్ధాశ్రమం నందు కిండ్లే రూరల్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షురాలు వి అనూష మదర్ థెరిసా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అని చాటి చెప్పిన మానవతా మూర్తి భారత రత్న మదర్ థెరిసా అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో అనాథాశ్రమం మేనేజర్ కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల వెంకట రామిరెడ్డి, సొసైటీ సభ్యులు పుల్లా రెడ్డి, సత్యనారాయణ, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో హరితహారం

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం టీఎన్జీఓ భవన్ ప్రాంగణంలో హరితహారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే అఫ్జల్ హసన్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక బృహత్తర కార్యక్రమాలలో ఒకటని అన్నారు. వాతావరణంలోని సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ప్రతి వ్యక్తి మొక్క నాటడం ద్వారా వాతావరణంలోని కాలుష్యాన్ని నివారించి కాలానుగుణంగా సమతుల్యతను కాపాడవచ్చు అన్నారు. ప్రధాన కార్యదర్శి ఆర్‌వీఎస్ సాగర్, యూనియన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీఎన్జీఓస్ కార్యదర్శి బర్త్ డే వేడుకలు

టీఎన్జీఓస్ జిల్లా కార్యదర్శి ఆర్ వీ ఎస్ సాగర్ బర్త్ డే వేడుకలు శనివారం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్ తదితరులు కేక్ కట్ చేయించి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు, హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరుకొండ చంద్రశేఖర్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హకీమ్, టీ.మేస అధ్యక్షులు రజబ్ అలీ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీరనారాయణ, ఉపాధ్యక్షులు ఎండీ మజీద్, ట్రెజరర్ భాగం పవన్ కుమార్, టౌన్ అధ్యక్షులు నాగులు మీరా, కార్యదర్శి కట్ట నవీన్, వైస్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాసరావు, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్దా రామకృష్ణ, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాబాసు జ్యోతి,



స్వప్న ఏ.జ్యోతి, వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, కల్లూరు యూనిట్ కార్యదర్శి పాల్, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షురాలు సాయి శిరణ్మయి, రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆరో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-ఖమ్మం

మిషన్ భగీరథ కార్మికులు రిలే నిరాహార దీక్షలు శనివారానికి ఆరు రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారులు, ఎల్అండ్‌టి, ఎన్సిసి కంపెనీల యాజమాన్యం అవలంబిస్తున్న విధానాలను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ మిషన్ భగీరథ కార్మికులకి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, మిషన్ భగీరథ అధ్యక్షులు అన్నం వెంకయ్య, కార్యదర్శి పాప గంటి రాంబాబు, పల్ల మధుసూదన్ రెడ్డి, అనుబోతు బాలకృష్ణ, గొడ్ల నరసింహారావు, అనుమోలు శ్రీనివాసరావు, గుర్రం రాజశేఖర్ రెడ్డి, అంతడుపుల రవి తదితరులు పాల్గొన్నారు.

సమాజహితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

నవతెలంగాణ-తల్లాడ

సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం మండలంలోని మల్లవరం మైత్రివనంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి నాటిన మొక్కలు బతికించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 250 కోట్ల మొక్కలు నాటాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప సంకల్పంతో ముందుకు నడుస్తున్నారు. తెలంగాణలోనే దేశంలో మొక్కలు అధికంగా పెంచిన రాష్ట్రంగా అనేక సంస్థలు గుర్తించి ఏడు శాతం మధురంగా మొక్కలు పెంచిన రాష్ట్రంగా గుర్తింపు వచ్చిందన్నారు. అవార్డులు పొందామన్నారు. మొక్కలు ఏపుగా పెరిగితే, వర్షాలు బాగా కురుస్తాయని, భావితరాల భవిష్యత్తు కోసం ఈ ఒక్క రోజే కోటి మొక్కలు నాటే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. ప్రజలు సహకరిస్తే లక్ష్యం చేరుకోవటం, సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, రైతుబంధు మండలాధ్యక్షులు డి.వెంకట్ లాల్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, ఈవో సువర్ణ ఉమ, ఏపీఓ కోటయ్య, ఏపీఎం శ్రీనివాస్, ఎస్ఐ సురేష్, సర్పంచ్ పి.సంధ్యారాణి, కోఆప్షన్ సభ్యుడు షేక్ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి : పెనుబల్లి మండలం బ్రహ్మళకుంట పులికొండ ప్రాజెక్టుపై శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీఓ మంజుల, ఎఫ్ఆర్ఓ అరవింద్, ఎంపీపీ లక్కినేని అలేఖ్య జడ్పీటిసి చెక్కిలాల మోహన్ రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, సీఐ హనూక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగల వెంకటరావు, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్, సర్పంచులు బానోతు ధ్వాలి, సూరపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, క్షత్రియ వెంకటరెడ్డి, ప్రసాద్, సీతారాములు పాల్గొన్నారు.

జనసమితి జిల్లా కన్వీనర్‌గా వర్ధబోయిన బాబు

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా కన్వీనర్‌గా వర్ధబోయిన బాబును రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ప్రకటించారు. ఈ మేరకు తనను జిల్లా కన్వీనర్‌గా నియామకం చేసిన ప్రొఫెసర్ కోదండరామ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీజేఎస్ కన్వీనర్ బాబు మాట్లాడుతూ.. 2018 పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహించినందుకు గాను అలాగే విప్లవ సంఘాల్లో పనిచేసిన అనుభవం ఉండటం వల్ల ఈ అవకాశం దక్కిందని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అందరితో కలివిడిగా ఉండి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు.

అత్యుత్తమ ర్యాంక్ సాధించిన అస్లాం

ఖమ్మం : నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిపి గెట్ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ఆరోవ ర్యాంకును ఎస్.కె అస్లాం పొందాడని ప్రిన్సిపాల్ మహమ్మద్ జకీరుల్లా తెలిపారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఎన్.శ్రీనివాసరావు, అధ్యాపకులు టి.ప్రభాకర్, యమ్ యమ్ లక్ష్మి, వై.రవీందర్ రెడ్డి, బి.రవి కుమార్ అభినందించారు. భౌతికశాస్త్ర విభాగం నుండి 5వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు.

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

కృష్ణ ప్రసాద్ పాఠశాల చైర్ పర్సన్ హృదయ మీనన్

నవతెలంగాణ-ఖమ్మం

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించబడుచున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో 2023-24 గాను ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం, కెమిస్ట్రీ, సోషల్, హిందీ, తెలుగు సబ్జెక్టులో బోధించుటకు సబ్జెక్ట్ వారిగా విద్యార్హత, ఆసక్తి కలిగిన ఉపాధ్యాయల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల చైర్ పర్సన్ హృదయ మీనన్ ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను సెప్టెంబర్ 5లోపు kpmschoolkhammam@gmail.com మెయిల్‌కు పంపించాలన్నారు. ఇతర వివరాలకు 9440525093 సంప్రదించాలన్నారు.



కార్మిక ప్రాంతమైన కొత్తగూడెం నియోజక వర్గంలో కష్టపడి ఏ పనిచేసినా ప్రజలు ఆ నాయకున్ని అభినందిస్తారు. ఇక వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తే...పరిష్కారానికి పోరాటాలు చేస్తే ఆ ప్రజలు ఆ నాయకుడి వెంటే నిలబడుతారు...వెన్నెంటి ప్రోత్సహిస్తారు. ఇంకా ముందుకునడిపిస్తారు....ఇలాంటి కోవలోకి వస్తారు...యెర్రా కామేష్. కొత్తగూడెం నియోజక వర్గంలో గత 25 సంవత్సరాలుగా ప్రజా బలాన్ని కూడగట్టుకుని రాజకీయ ప్రయాణాన్ని సాగిస్తున్నారు...పేద ప్రజల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటాలు చేసి పరిష్కరిస్తున్నారు.

నవతెలంగాణ-కొత్తగూడెం



క్లాస్.. మాస్ కలిస్తే కామేష్

బీఎస్పీ తరపున కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ

కొత్తగూడెంకు దశ..దిశ...బీఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

25 ఏండ్ల రాజకీయ ప్రస్థానం

ప్రజా పోరాటాలే ఎజెండాగా ప్రయాణం

గతంలో జరిగిన ఎన్నికలు ఒక లెక్క...రానున్న అసెంబ్లీకి జరిగే ఎన్నికలు మరో లెక్క

ఈ సారి కొత్తగూడెం నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు జెండా ఎగరవేసేది బిఎస్పీనే.. అంటూ ముందుకు సాగుతున్నారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కామేష్. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలిచేది... గెలిచేది బీఎస్పీనే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకు తగ్గ కారణాలు లేకపోలేదు. నియోజకవర్గంలో ఏ మూలన ఏ సమస్య ఉన్నా...ఆ సమస్యను భుజాన వేసుకొని ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేసింది...చేస్తుంది యెర్రా కామేష్ ఒక్కరే. అధికార పార్టీ ఒత్తిళ్లు, నిర్బంధాలు, వేధింపులను తట్టుకొని నిలబడి గత 25 ఏళ్లుగా ప్రతిపక్షంలోనే ఉంటూ ప్రజా సమస్యలే పరమవీధిగా ప్రజలే దేవుళ్ళుగా ప్రయాణం సాగిస్తున్నారు. ప్రజా సమస్యలను పట్టకుండా టికెట్ వస్తేనే నియోజకవర్గంలో పర్యటిస్తామని, కొందరు నాయకులు పరదాల మాటున ఉంటే తనకు తానే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతూ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కునే ఏ ఒక్క సమస్యపై ప్రతిపక్షాలు పోరాటం చేసినా..చేయకున్నా..బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కామేష్ మాత్రం స్పందిస్తారు..పోరాటం చేస్తున్నారు.

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మాత్రం అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా నిలబడింది మాత్రం బిఎస్పి పార్టీనే. యువ నాయకుడిగా, న్యాయవాదిగా, స్థానికుడిగా కామేష్ ప్రస్థానం తెరిచిన పుస్తకం. నియోజకవర్గ ప్రజల్లో చైతన్యం నింపడంతో పాటు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకుని ఆ దిశగా ముందుకు సాగుతున్నారు. వలస వాదులను, స్థానికేతరులను నమ్ముకుంటూ పబ్బం గడిపే కంటే స్థానిక నాయకుడికి రాజకీయంగా ఒక మారు అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధి ముందుకు సాగుతుందనేది బీఎస్పీ విధానం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకునే నీచ సంస్కృతిని విడనాడి ప్రజా పోరాటాలే ఆలంబనగా ముందుకు సాగుతున్నారు. ఎన్నికల వేళలో బడుగు, బలహీనవర్గాల, దళితులు గిరిజనులు ఏ విధంగా మోసపోతారో ప్రత్యక్షంగా చూసిన వ్యక్తిగా వారిని చైతన్యం చేస్తూ ముందుకు కదులుతున్నారు. దళితుడనే అక్కసుతో అన్ని పార్టీలు అణగదొక్కేందుకు ఎన్ని కుట్రలు, ఎన్ని కుతంత్రాలు చేయాలో అవన్నీ చేస్తున్నప్పటికీ వాటన్నిటిని తట్టుకుని కొత్తగూడెం నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదాలు, అభిమానంతో ముందడుగు వేస్తున్నారు. తాను ఎంచుకున్న ప్రస్థానాన్ని నమ్ముకున్న ప్రజలను వమ్ము చేయకూడదనే ఉద్దేశంతో బహుజన్ సమాజ్ పార్టీలో చేరి మరో ప్రస్థానాన్ని ప్రారంభించారు. బీఎస్పీలో చేరిన తొలినాళ్లలో ఎన్నో వ్యయ, ప్రయాసలు ఓర్చి పార్టీ నిర్మాణాన్ని అంకితభావంతో చేపట్టారు. ఆ క్రమంలో ఏమీ ఆశించకుండా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో అడుగులు వేశారు.

బీఎస్పీలో జిల్లా అధ్యక్షుడిగా ప్రస్థానం మొదలుపెట్టి అనతి కాలంలోనే జాతీయ, రాష్ట్ర నాయకత్వం దృష్టిలో పడ్డారు. కామేష్ చేస్తున్న పోరాటాలను, పార్టీ ఎదుగుదలకు చేస్తున్న కృషిని గుర్తించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఆయనకు సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని బహుమానంగా ఇచ్చింది. ఇలా ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షమవుతూ ప్రజల నోళ్లల్లో నాలుకలా నిలుస్తున్నారు. ఇటీవల నిర్వహించిన సర్వేలలో సైతం కామేష్ గెలుపు ఖాయమని అధిష్టానం దృష్టికి వెళ్లిందంటే ఆయన పోరాటాలు ఏ విధంగా చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

నియోజకవర్గ సమస్యలపై బీఎస్పీ చేసిన పోరాటాలు ఇవే...

పట్టణంలో కనీసం వేసవికాలంలో తాగే నీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఉంది. కిన్నెరసాని తాగునీటి పథకంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకోవడంతో ఆ పథకం లోపలిష్టంగా మారిపోయింది. ఆ పర్యవసానంగానే ఇప్పటికీ స్వచ్ఛమైన నీళ్లు తాగలేని పరిస్థితి కొత్తగూడెం ప్రజలది. పాల్వంచ బస్టాండులో కనీస సౌకర్యాలు కల్పించాలని, బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటినం. తేరుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే వచ్చి రూ.44 లక్షల అభివృద్ధి పనులు చేస్తామని శిలాఫలకం వేసి వెళ్లిపోయారు. అది బీఆర్ఎస్ తీరు. కొత్తగూడెం పట్టణ ప్రజలకు వర్షాకాలం వస్తే అండర్ బ్రిడ్జిలో మోకాల్లోతు నీళ్లు నిలిచి ఉంటున్నాయి. ఇది ఎమ్మెల్యే వనమా అభివృద్ధి ప్రదాత అని చెప్పుకునే చేసిన అభివృద్ధి కిన్నెరసాని నుంచి సరఫరా బురద నీరుగా మారడంతో అధికారులకు విన్నవించి విన్నవించి విసిగి వేసారి ఆ నీటిని సీఎం కేసీఆర్‌కి పంపించాను. తొలి దశ ఉద్యమం మొదలుకొని మలిదశ ఉద్యమాన్ని వరకు కొత్తగూడెం గడ్డకు ఎంతో ప్రాచుర్యం ప్రాముఖ్యత ఉన్నాయి. తొలి దశ ఉద్యమకారులను స్మరించుకుంటూ కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్‌ను అమరవీరుల స్మృతి వనంగా ఏర్పాటు చేయాలని బీఎస్పీ పార్టీ పోరాటం చేస్తుంది. తొమ్మిదేళ్లుగా ఉద్యోగాల కోసం నిరీక్షించి నిరీక్షించి విసిగి వేసారిన నిరుద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఏమాత్రం భరోసా ఇవ్వలేకపోయారు. గ్రూప్-2 పరీక్షలను సైతం వాయిదా వేసేందుకు ప్రభుత్వం మొండికేస్తే పార్టీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆమరణ దీక్షకు పిలుపు ఇవ్వడంతో ప్రభుత్వం తోకముడిచి గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు వారికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్న ఆ దిశగా ఏ చర్యలు తీసుకోలేదు. పాల్వంచ మండల పరిధిలోని నాగారం వద్ద రూ.12.70 కోట్లతో నిర్మించిన చెక్ డ్యామ్ వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయింది. ప్రశ్నించేవారు లేకపోవడంతో అధికార పార్టీ ఏ విధంగా దోపిడీ చేస్తుందో ఈ ఒక్క ఘటన ఒక ఉదాహరణ. పాల్వంచ మండలంలోని ఉల్వనూరు, సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటలు నడపాలని అనేక పర్యాయాలు పోరాటాలు చేసిన ఘనత బీఎస్పిదే. కొత్తగూడెం పట్టణంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలకు సొంతింటి కలలు నెరవేర్చేందుకు తీసుకువచ్చిన డబల్ బెడ్ రూమ్ పథకం అధికార పార్టీ అవినీతి పరాకాష్టకు చేరుకుంది. అసలు ఇల్లు నిర్మాణం పూర్తి కానీ వాటికి డ్రా తీస్తున్నామని చెప్పి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛందంగా సీబిసిఐడి, సిబిఐ విచారణ చేస్తే జరిగిన అభివృద్ధి బట్టబయలు కావడం ఖాయం. సుజాతనగర్ మండలంలో వివిధ గ్రామాలకు అనుసంధానం చేసే సీతంపేట బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని బిఎస్పి పార్టీ పోరాటం చేసింది. 9, 10 గ్రామాల ప్రజలు నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం మెరుగవుతుంది. ఈ విషయంలో కూడా బీఎస్పీ అలుపెరుగని పోరాటం చేసింది. గ్రామ పంచాయతీల్లో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని వాల్మీకి కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో పాటు వారి ఆందోళనలో పాలుపంచుకున్నాం. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ మాఫియాపై పోరాటం చేసిన ఘనత బీఎస్పీదే.

పాల్వంచ చుట్టుపక్క గ్రామాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటే అంబులెన్స్ యజమానులు పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతుంటే వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. సింగరేణి సంస్థలు కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి జీతాలు పెంచాలని అలుపెరుగని పోరాటం చేశాము. సింగరేణి సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగాలు చేసే అనేకమంది స్థానికులు కాబట్టి వారికి సంస్థలు సమసిత స్థానం ఇవ్వడంతో పాటు జీతాలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేయడం, వారి పోరాటాలకు మద్దతు ఇవ్వడం, పోరాటాలలో పాల్గొని యాజమాన్యం తీసుకునే నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నిలవడం జరిగింది.

ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే సేవకుడిగా పనిచేస్తా : నవతెలంగాణతో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

ప్రజలు మూస ధోరణిలో కాకుండా యువకుడు, న్యాయవాది, స్థానికుడైన తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు బీఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలకు తాగేందుకు స్వచ్ఛమైన నీటిని అందించలేని స్థితిలో పాలకులు ఉన్నారని ఆరోపించారు. కిన్నెరసాని పైప్ లైన్ రీ డిజైన్ చేసి కిన్నెరసాని నుంచి కొత్తగూడెం వరకు వచ్చే మార్గంలో మూడు చోట్ల శుద్ధి చేసి ఆ తర్వాతే ఇళ్లకు మంచినీళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఇది తన మొదటి ప్రాధాన్యతని తెలిపారు. సింగరేణి సంస్థలు పనిచేసే ప్రతి ఉద్యోగుల, కార్మికుల, కాంట్రాక్టు కార్మికులు సమస్యలపై వారితో చర్చించి పరిష్కార మార్గాన్ని యాజమాన్యం దృష్టిలోకి తీసుకొని వెళ్లి చర్చలు జరుపుతామన్నారు. నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉందని మురుగు నీటిని కాలువల ద్వారా సమీపంలోని నదుల్లోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, ఆ విధమైన చర్యలు ఎవరు తీసుకోలేదన్నారు. పక్కనే కేటీపీఎస్ ఉన్న విద్యుత్ దీపాలు మాత్రం చాలా చోట్ల లేవని ఇంకా కొన్ని గ్రామాల్లో ప్రజలు అంధకారంలో ఉంటున్నారని ఇది వాస్తవమని అన్నారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలను అక్కున చేర్చుకునేందుకే బీఎస్పీ పార్టీ ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం విలువలతో కూడిన విద్య అందించాలనేదే తమ పార్టీ విధానమని స్పష్టం చేశారు. తొమ్మిదేళ్లుగా నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడిందని ఎన్నికలు సమీపిస్తున్నాయని ఒకే ఒక కారణంతో నోటిఫికేషన్లు ఇస్తున్నారని ఆరోపించారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు 10 లక్షల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. ప్రతి పేద కుటుంబానికి ఎకరం భూమి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలానికి మోడల్ స్కూల్, నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ స్కూల్, ప్రతి జిల్లా కేంద్రానికి యూనివర్సిటీని తీసుకువస్తామని తెలిపారు. మండల కేంద్రంలో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులను నిర్మిస్తామన్నారు.

మన్యంలో పుట్టి మహానగరం వరకూ

ఉద్యమాలను నిర్మించిన పీవీ

మన్యంలో పుట్టి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై ఏజెన్సీ నుండి మహానగరం వరకు విద్యార్థి యువజన ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన పీవీ శ్రీనివాస్ ప్రస్థానంపై నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.

- విద్యార్థి యువజన ఉద్యమాల దిక్సూచి
- నేడు పీవీ శ్రీనివాస్ సంస్మరణ సభ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

18-1-1974 సంవత్సరంలో పునుగు పార్టీ కృష్ణారావు-పున్నమ్మ దంపతులకు జన్మించిన పునుగుపాటి వెంకట శ్రీనివాస్ నర్సరీ నుండి పదవ తరగతి వరకు భద్రాచలం పట్టణంలోని కుర్రాడు గుట్ట జడ్పీ హైస్కూల్ నందు విద్యనపేసించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసే పట్టభద్రులయ్యారు. విద్యార్థి దశలోనే వామపక్ష భావాలతో కలిగి స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ఎఫ్ఐ ఉద్యమాలకు ఆకర్షితులైన పివి శ్రీనివాస్ ఇంటర్ మీడియట్లోనే ఎస్ఎఫ్ఐ పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ ద్వితీయ సంవత్సరంలోనే ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ రోజుల్లో జరిగే విద్యార్థి ఎన్నికలలో ఓటమంటూ ఎరుగకుండా ఎస్ఎఫ్ఐని గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన పీవీ ఎంతోమంది విద్యార్థులను ఉద్యమ బాటలో పయనించేలా ప్రోత్సహించారు.

అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నాయకత్వం వహించిన పివి అనేక రకాల విద్యార్థి పోరాటాలు నిర్మించడమే కాక అనేక విజయాలు సాధించారు. విద్యార్థి ఉద్యమంలో ఉన్నప్పుడే మార్క్సిస్టు పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా మారి ప్రజాతంత్ర ఉద్యమాల నిర్ణయాలను గౌరవిస్తూ వాటి అనుకూలంగా పనిచేస్తూ వచ్చారు. 1998వ సంవత్సరంలో విద్యార్థి ఉద్యమంలో సహచర ఉద్యమకారిణి గుండి స్వర్ణ జ్యోతిని ప్రేమ వివాహం చేసుకున్న పీవీ తన వైవాహిక జీవితం కూడా ఆదర్శవంతంగా గడిపారని చెప్పాలి. విద్యార్థి ఉద్యమం అనంతరం పార్టీ నిర్ణయం ప్రకారం యువజన ఉద్యమ బాధ్యతలు స్వీకరించిన పివి శ్రీనివాస్ 1995 సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి సుదీర్ఘకాలం పనిచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువజన ఉద్యమాన్ని విస్తరించడం కోసం గ్రామ గ్రామాన తిరిగి యువకులను చైతన్యపరిచి వాము పక్ష యువజన రంగం వైపు యువకులను కదిలించడంలో పీవీ కృషి మరువలేనిది. యువజన సంఘం రాష్ట్ర, కేంద్ర అవసరాల నిమిత్తం రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఆయన పార్టీ నిర్ణయం ప్రకారం హైదరాబాద్ తరలివెల్లి యువజన సంఘం రాష్ట్ర బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు.

పివి శ్రీనివాస్ యువజన సంఘం రాష్ట్ర బాధ్యతలు ఉన్న



పీవీ శ్రీనివాస్

సందర్భంలోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన మహా ఉద్యమంలో బషీర్బాగ్ వద్ద జరిగిన కాల్పులు ఘటనలో పీవీ శ్రీనివాస్ కూడా లాటి దెబ్బలు తాకి తీవ్ర గాయాల పాలయ్యారు. బషీర్బాగ్ ఉద్యమంలో అగ్ర భాగం నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తూ ప్రజల పక్షాన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన పివి శ్రీనివాస్ రాజకీయ నేతగా గుర్తింపు పొందారు. పార్టీ నిర్ణయం ప్రకారం హైదరాబాద్ కేంద్రంగానే ఉద్యమాలు నిర్వహిస్తున్నప్పటికీ భద్రాచలంలో జరిగే ప్రతి ఎన్నికకు అది స్థానిక సంస్థలైన శాసనసభ అయినా పార్లమెంటు ఎన్నికైన భద్రాచలంనకు కేటాయిస్తూ మన్యంలో ఎర్రజెండాను గెలిపించే దాంట్లో తనకున్న రాజకీయ ఉద్యమ పరిచయాల నీటిని వినియోగిస్తూ ఎన్నికల సందర్భంగా ప్రత్యేక క్యాంపియన్లు నిర్వహిస్తూ మాసిస్టు పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించారు. మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అనేక ప్రజా సంఘాలకు నాయకత్వం వహించిన పివి పార్టీ సాహితీ రంగంలోని ప్రజాశక్తి పత్రిక అవసరాల నిమిత్తం పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్గా బాధితులను సేకరించారు. రాష్ట్ర విభజన అనంతరం 2016లో ప్రజాశక్తిని నవతెలంగాణగా మార్చాలన్న పార్టీ నిర్ణయానుసారం పత్రిక విభజనలో కీలక భూమిక పోషించి నవతెలంగాణ పత్రికను ఏర్పాటు చేయటంలో పివి శ్రీనివాస్ కీలకపాత్ర పోషించారు. అనంతరం నవతెలంగాణ పత్రికను అన్ని రంగాల్లో అభిటఔద్ధి పరుస్తూ ఏజెన్సీ మారుమూల గ్రామాలకు కూడా పత్రికను పంపించే దాంట్లో పివి శ్రీనివాస్ యిఔషి మరువలేనిది. పత్రిక రంగం అంటేనే ఒక వ్యాపార ధోరణిలో చూసే రోజుల్లో కూడా పత్రికను ఒక సైదాంతిక అవసరంగా భావించి పత్రిక విలువలను తగ్గకుండా వామపక్ష భావజాలాన్ని ప్రజల్లోకి పత్రిక ద్వారా పంపించే దాంట్లో పివి శ్రీనివాస్ విజయం సాధించారని చెప్పాలి. పార్టీ అవసరం కోసం తాను హైదరాబాదులో ఉన్నప్పటికీ తన భార్య స్వర్ణ జ్యోతి టఔత్తి రీత్యా భద్రాచలం నియోజవర్గంలోనే ఉంటూ ఉపాధ్యాయ రంగంలో పనిచేస్తూ ఉపాధ్యాయ రంగ సమస్యలపై స్వర్ణ జ్యోతి అనేక రకాల పోరాటాలకు నాయకత్వం వహిస్తున్నారు. భార్యాభర్తలిద్దరూ కూడా ఉద్యమాలలో ఉన్నప్పటికీ తన తన ఇద్దరు కుమార్తెలు అయినా సాహితీని బిటెక్ పూర్తి చేయించడం, ద్వితీయ కుమార్తె సిరి చందనని చైనా దేశంలో ఎంబిబిఎస్ని చదివించటంలో ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా కావలసిన సమయాన్ని ఇటు ఉద్యమాలకు మరోపక్క కుటుంబానికి సమయాన్ని కేటాయిస్తూ కడవరకు జీవించారని చెప్పాలి. వామపక్ష భావాలతో విద్యార్థి ఉద్యమం నుండి ప్రజాతంత్ర ఉద్యమం వరకు మన్యం నుండి మహానగరం వరకు ఉద్యమ నిర్మించిన పివి శ్రీనివాస్ ఈనెల 12వ తారీకున మృతి చెందిన విషయం తెలిసిందే. అటువంటి నాయకుడికి శ్రద్ధాంజలి ఘటించేందుకు ఆయన సహచర ఉద్యమ మిత్ర బృందం ఆధ్వర్యంలో నేడు భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్న సంస్మరణ సభలో పాల్గొని ఆ ఉద్యమ నాయకుడికి నివాళు లర్పించాలని నవతెలంగాణ సాహితీ సంస్థ కోరుతుంది.

పీవీ సైదాంతిక అవగాహన కలిగిన వాడు



భద్రాచలం : పీవీ శ్రీనివాస్ యువజన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ రాష్ట్ర స్థాయి వరకు కూడా ఎదిగారు. సైద్ధాంతిక అవగాహన కలిగిన వాడు. నవతెలంగాణలో జీఎం నుంచి సీజీఎం వరకు బాధ్యతలు నిర్వహించారు. చిన్న వయసులోనే పీవీ మృతి చెందటం అత్యంత బాధాకరం. ఒక లక్ష్యం కోసం పని చేస్తూ మరణించిన వారి ఆశయాలు ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి. నేటి యువతరం ఇటువంటి వారిని మార్గదర్శకంగా తీసుకోవాలి. ప్రజా ఉద్యమాలు, వర్గ పోరాటాల కొనసాగింపే పివికి ఇచ్చే ఘన నివాళి. నేటి యువత ఆ దిశగా ఆలోచించాలి.

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

విద్యార్థి యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించిన పీవీ



భద్రాచలం : ఏజెన్సీలో విద్యార్థి ఉద్యమం అత్యంత బలంగా ఉన్న రోజుల్లో పీవీ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ ఉద్యమాలకు ఆకర్షితుడై సంఘంలో అడుగు పెట్టాడని తర్వాత కాలంలో అంచలంచెలుగా ఎదుగుతూ విద్యార్థి యువజన ఉద్యమాలలో రాష్ట్రస్థాయిలో పనిచేసిన వ్యక్తి పీవీ శ్రీనివాస్ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. పివి తండ్రి అయినా కృష్ణారావు కూడా పీవీఆర్ చంద్రం బిఎస్ రామయ్యతో అత్యంత సహితంగా ఉంటూ తను పనిచేసే ఉద్యోగ రంగంలో కూడా పార్టీ అనుబంధ సంఘాలలో పనిచేసేవారని గుర్తు చేశారు. పివి శ్రీనివాస్ సతీమణి స్వర్ణ జ్యోతి కుటుంబం కూడా పూర్తిగా పార్టీతో మమైక్యమై ఉన్న కుటుంబమేనని అన్నారు.

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

విద్యార్థులను ఐక్యం చేసి పోరాట బాటలో నడిపించిన వ్యక్తి పీవీ



భద్రాచలం : భద్రాచలం డివిజన్ విద్యార్థి ఉద్యమం నుండి రాష్ట్ర నాయకుడిగా వివిధ బాధ్యతలను నిర్వహించి, అకాల మరణం చెందిన కామ్రేడ్ పీవీ శ్రీనివాస్కి జోహార్లు అర్పిస్తున్నాను. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాను. 1990 సంవత్సరం కాలంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు తప్ప ప్రయివేట్ కాలేజీల విస్తృతి అంతగా లేని పరిస్తితి. ప్రభుత్వ కాలేజీల్లో సీటు సంపాదించాలంటే అంత అషామాశి కాదు. భద్రాచలంలో తప్ప చుట్టూ పక్కల ఎక్కడ ప్రభుత్వ కాలేజీలు లేని సందర్భంలో ఎస్ఎఫ్ఐ నాయకుడిగా కాలేజీలలో సీట్ల సంఖ్య పెంచాలని అనేక పోరాటాలు చేసి, అదనపు సీట్లు సాధించుకున్న ఆనాటి విద్యార్థి ఉద్యమంలో పీవీ కీలక పాత్ర పోషించారు. పీవీ, జ్యోతి ఇరువురి కుటుంబాలు ప్రారంభం నుండి భద్రాచలం పార్టీ ఉద్యమంతో మమేకమవుతూ వచ్చారు.

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్

ఉద్యమంలో కార్యకర్తలని నిలపటంలో పీవీ కృషి మరులేనిది



విద్యార్థి ఉద్యమ నిర్మాతల్లో పీవీ ఒకరు. భద్రాచలం డివిజన్లో విద్యార్థి ఉద్యమాలు, యువజన ఉద్యమ నిర్మాణాల్లో కామ్రేడ్ పీవీ క్రియాశీలకంగా పనిచేశారు. విద్యార్థి యువజన ఉద్యమాలకు పునాది వేశారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష భావాలు పెంపొందించుకొని ఎస్ఎఫ్ఐలో పనిచేస్తూ ఎస్ఎఫ్ఐ టౌన్, డివిజన్ కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. యువజన ఉద్యమాల అవసరాల నిమిత్తం భద్రాచలం డివిజన్ డివైఎఫ్ఐ బాధ్యతలు నిర్వహించారు. అనంతరం జిల్లా ఉద్యమ అవసరాల నిమిత్తం ఉభయ ఖమ్మం జిల్లా బాధ్యులుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీవైఎఫ్ఐ కార్యదర్శిగా బాధ్యతలు విజయవంతంగా నిర్వహించారు. తర్వాత కాలంలో పార్టీ అవసరాలు నిమిత్తం నవతెలంగాణ బాధ్యతలు తీసుకున్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా కూడా సేవలందించారు. ఆయన స్ఫూర్తితో రాబోయే కాలంలో విద్యార్థి యువజన ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది.

- సీపీఐ(ఎం) భద్రాచలం మండల కార్యదర్శి గడ్డం స్వామి


పీవీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి



భద్రాచలం రూరల్ : ఆటుపోటులు ఎదురైనా తట్టుకొని కార్యకర్తలను ఉద్యమంలో నిలపడంలో పీవీ శ్రీనివాస్ కృషి మరువలేనిదని డీవైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి భీమవరం వెంకటరెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పనిచేసే కాలంలో ఇతర విద్యార్థి సంఘాల నుండి దాడులు జరిగే సందర్భంలో కార్యకర్తల్లో ధైర్యం నింపి కార్యకర్తలకు అండగా పీవీ నిలిచేవాడని గుర్తు చేశారు. భద్రాచలం ఏజెన్సీలో పుట్టి ప్రజాతంత్ర ఉద్యమాలలలో భాగస్వాములై మన్యం నుండి హైదరాబాద్ వరకు పీవీ ఎదిగారని అన్నారు. డీవైఎఫ్ఐలో కూడా పీవీ తనదైన శైలిలో పోరాటం నిర్వహించి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారని, అటువంటి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం ఉద్యమానికి, వారి కుటుంబానికి తీరనిలోటన్నారు. ఆయన స్ఫూర్తితో మరిన్ని ఉద్యమంలో నిర్మించి ఆయనకు నివాళులర్పించాలని అన్నారు.

- డీవైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి భీమవరపు వెంకటరెడ్డి

నిస్వార్థ స్నేహశీలి పీవీ



భద్రాచలం రూరల్ : మిత్రుడు పీవీ శ్రీనివాస్ ఈ రోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. పీవీ మేము విద్యార్థి ఉద్యమంలో కలిసి పనిచేసాము. ఒకేసారి ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ కమిటీలోకి వచ్చాము. తను డివిజన్ అధ్యక్షులుగా, మేము ఉపాధ్యక్షుడిగా వున్నాము. తన మాట కాస్త కటువుగా అనిపించేది, కానీ పీవీ సహచరలని బాగా ప్రేమించే వాడు. కార్యక్రమల్లో చాలా చురుకుగా వుండే వాడు. పనిలో చక్కటి నేర్పరి. అందుకే తను వేగంగా నాయకుడిగా ఎదిగాడు. విద్యార్థి ఉద్యమంలో ఉండగానే పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా పని చేయాలి అని నిర్ణయం తీసుకొని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా, నవతెలంగాణలో పని చేయడం చూసి చాలా ఆనంద పడ్డాము. కానీ ఇంతలోనే మనల్ని విడిచి వెళ్లి పోయాడు. ఇక పై నువ్వు మా జ్ఞాపకాల్లో మాత్రమే ఉంటావనే నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నా నేస్తమా....ఇక సెలవు.

- పీపీ స్నేహితులు జీవీవీ, ఎస్ఆర్కే చారి

వేజ్ బోర్డు ఏరియర్స్‌పై కార్మికులు అయోమయం

- రూ.700 కోట్ల లాభాలు తప్పా ఏరియర్స్ పై స్పందించని ప్రభుత్వ సంఘం
- మంద నరసింహారావు



నవతెలంగాణ-కొత్తగూడెం

11వ వేతన ఒప్పందం కావడానికి 23 నెలల సమయం పట్టింది. 1జూలై 2021 నుండి కావలసిన వేజ్ బోర్డు కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో అరకొర సమావేశాలతో నెట్టుకొచ్చిన యాజమాన్యం చివరకు 23 నెలలు ఆలస్యంగా 2023 మే 19, 20 తేదీలలో జరిగిన సమావేశంలో పూర్తి ఒప్పందం చేసుకోవడం జరిగింది. డీపీఈ గైడ్లైన్స్‌కు కూడా అడ్డంకులు తొలగడంతో జూన్ 2023 నుండి కొత్త వేతనాలు కాల్ ఇండియాతో పాటు సింగరేణి లోను అమలు చేసుకోవడం, ఏరియర్స్ కోల్ ఇండియాలో ఆగస్టులో చెల్లింపు జరుగుతుంది. సింగరేణిలో ఎప్పుడు..? అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. 23 నెలల బకాయిల చెల్లింపుపై కోల్ ఇండియా అనుబంధ పరిశ్రమలకు యాజమాన్యం ఆగస్టు వేతనాలతో చెల్లించడానికి ఆదేశాలు ఆగస్టు మొదటి వారంలోనే జారీ చేయడం జరిగింది. కానీ సింగరేణిలో మాత్రం ఏరియర్స్‌పై ఎలాంటి ఆదేశాలు ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో కార్మికులు అయోమయానికి గురి కావడం జరుగుతున్నారు. ఏరియర్స్ చెల్లింపు సంస్థ నుండి ఆదేశాలు రాకపోవడంతో కార్మికులు ప్రతిపక్ష సంఘాలు ఆరోపణలు చేస్తున్నట్టుగా సంస్థలో ఖజానాలో నిండుకున్నందుకే సర్క్యులర్ ఇవ్వడం లేదని అపోహకు గురవుతున్నారు. ఇన్ని రకాలుగా జాతీయ కార్మిక సంఘాలు విమర్శిస్తున్నప్పటికీ ప్రభుత్వానికి స్పందన లేకుండా పోయిందని విమర్శలున్నాయి. ఏరియల్ పట్ల జాతీయ సంఘాలు ఇప్పటికే ప్రభుత్వం అనుబంధ సంఘంమీద, యాజమాన్యంపైన పలు విమర్శలు చేస్తూనే ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రాజకీయంగా సంస్థకు రావాల్సిన బకాయిలను ఇవ్వకపోవడం మూలంగానే జీతాలకు సైతం బ్యాంకుల చుట్టూ తిరిగి వేతనాలు ఇస్తున్నారని, ఇప్పుడు ఏరియర్స్, లాభాల వాటా దీపావళి బోనస్ ఇవ్వడానికి యాజమాన్యం వద్ద సరిపడ నిధులు లేవని బహిరంగంగానే విమర్శిలున్నాయి. అయినా కూడా ప్రభుత్వ అనుబంధ సంఘం ముఖ్యమంత్రి చెప్పిన రూ.700 కోట్ల లాభాల గురించి చెబుతున్నారే తప్ప ఏరియర్స్‌పై ఎలాంటి ఊసేత్తకపోవడంతో ప్రతిపక్ష ఆరోపణలు నిజమేనని కార్మికుల సైతం గుసగుసలాడుకుంటున్నారు.

ఇంకో రెండు రోజుల్లో సర్క్యులర్ రాకపోతే కార్మికులు మరింత అశాంతికి గురయ్యే అవకాశం కనిపిస్తుంది. జాతీయ సంఘాలు సైతం కోల్ ఇండియాలో లేని హక్కులు సాధించామని చెప్పే నాయకులు కోల్ ఇండియాలో ఏరియర్స్ ఇస్తున్నా, సింగరేణిలో ఎందుకు ఇవ్వడంలేదని సూటిగా ప్రశ్నించినా సమాధానం చెప్పలేకపోతున్నారు. గనుల పైన కూడా ఏరియాస్ గురించి ఆయా సంఘాల నేతలను అడిగితే ఎవరూ స్పందించకపోవడంతో కార్మికులు మరింత గందరగోళానికి గురవుతున్నారు. ఈ గందరగోళానికి తెరదించాలంటే యాజమాన్యం వెంటనే సింగరేణి కార్మికులకు ఏరియర్స్ చెల్లింపుకై సర్క్యులర్ వెంటనే ఇవ్వాలని కార్మికులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

సంస్థ ఆర్థిక పరిస్థితి బాగుంటే ఏరియర్స్ వెంటనే చెల్లించాలి : మంద నరసింహారావు

సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితి బాగుంటే కార్మికులకు వెంటనే ఏరియర్స్ చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) వేజ్ బోర్డు మెంబర్ మంద నరసింహారావు అన్నారు. ఇప్పటికే కోల్ ఇండియాలో ఏరియర్స్ ఆగస్ట్ నెల వేతనాలతో చెల్లింపుకు ఆదేశాలు ఇచ్చి ఉన్నందున సింగరేణి యాజమాన్యం ఆర్థిక పరిస్థితి బాగుందని చెబుతున్న అధికారులు వెంటనే ఏరియర్స్ చెల్లింపుకై ఆదేశాల ఇచ్చి సంస్థ ఆర్థిక పరిస్థితిపై కార్మికుల్లో నమ్మకాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం

- విలేకరుల సమావేశంలో

బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్



నవతెలంగాణ-ఇల్లందు

రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పలు రాష్ట్రాలకు చెందిన 119 మంది బీజేపీ ఎమ్మెల్యేలు క్షేత్ర స్థాయి పరిశీలన చేశారని ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను పరిశీలన చేస్తున్నామని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని స్థానిక అయితా కాంప్లెక్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ నేరుగా ఎదుర్కొనే సత్తా లేని కొన్ని పార్టీలు ఆ పార్టీకి కొమ్ము కాసే కొందరితో బీఆర్ఎస్-బీజేపీ ఒకటే అని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ పెట్టిన అవిశ్వాస తీర్మానంలో బీఆర్ఎస్ తోడైన విషయం, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కార్గే, బీఆర్ఎస్ నాయకులు కేశవరావు మధ్య స్నేహం అందరికీ తెలుసున్నారు. తెలంగాణ రాష్టంలో బీజేపీ అధికారంలో తేవడమే లక్ష్యంగా ప్రధాని మోదీ అమిత్ షా, లడ్డా ఏడాదిగా అనేక కార్యక్రమాలు చేపడుతూ వస్తూ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పలు రాష్ట్రాలకు చెందిన 119 మంది బీజేపీ ఎమ్మెల్యేలను పరిశీలకులుగా పంపి ఆయా నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను పరిశీలన చేస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ మద్యం, డబ్బు, దౌర్జన్యం, పోలీస్ వ్యవస్థను నమ్ముకున్నారని ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం తర్వాత విస్మరించడం జరుగుతుందని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కూనవర్ ధర్మారావు, రాజవర్ధన్ రెడ్డి, నాళ్ళ సోమసుందర్, గోపి కృష్ణ, సంజీవ రెడ్డి, ఊకె అబ్బయ్య, రామచందర్ నాయక్, సురేందర్ నాయక్, నాగన్న, మాధవ కోరి, మొదలగు వారు పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కొత్తగూడెం

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న డిమాండ్ చేశారు. శనివారం చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ తదితర మండలాల తహసీల్దార్‌లకు కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల నాయకురాలు లక్ష్మి, మనీలా, జయ, సుశీల సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ మేజర్ ధ్యాన్ చంద్ పుటిన రోజు సందర్భముగా జరుపుకునే నేషనల్ స్పోర్ట్స్ డే ను పురష్కరించుకుని మంగళవారం ఉదయం 8 గంటలకు కొత్తగుడెం ప్రకాశం స్టేడియంలో అథ్లెటిక్ ఈవెంట్స్ అండర్ 14, 16, 20 సంవత్సరాలలోపు బాల, బాలికలకు 100 మీటర్ల, 400 మీటర్ల, పరుగు పందెం నిర్వహించనున్నట్లు, విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేస్తామని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని క్రీడాకారులు, క్రీడా ఆసోసియేషన్‌ల బాద్యులు పాల్గొన వలసిందిగా కోరారు. పూర్తి వివరాలుకు అథ్లెటిక్ కోచ్‌లు పి.నాగేందర్ 8328616737, సుష్మా 9676755914 లను సంప్రదించాలన్నారు.

పండ్ల తోటలతో ఆదాయం పెంచుకోండి



నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

బిందు సేద్యం ద్వారా ఎరువులను పంటకి అందించడం వలన తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు వస్తాయి అని ఉద్యాన, పరిశ్రమశాఖ జిల్లా అధికారి జీనుగు మరియన్న అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి పలు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల తోటలు అయిన డ్రాగన్ ఫ్రూట్, జామ, నిమ్మ, బొప్పాయి, అరటి, పనస, నేరేడు, బొడకాకర వంటి పండ్ల తోటలకు వంద శాతం సబ్సిడీపై బిందు సేద్య పరికరాలు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. పంటల్లో ఎక్కువ ఆదాయం రావాలంటే సూక్ష్మ పోషకాలు అయిన బోరాన్, మెగ్నీషియం లాంటివి వాడాలని రైతులకు చుసించారు. ఈ కార్యక్రమంలో గోద్రెజ్ ఆయిల్ ఫామ్ అజయ్, శ్రీనివాసరెడ్డి రైతులు పాల్గొన్నారు.

అమిత్ షా పర్యటన మరోసారి రద్దు



నవతెలంగాణ-బూర్గంపాడు

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన మరోసారి రద్దయ్యింది. ఆదివారం మధ్యాహ్నాం 3. గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం ఉంటుందని అధికారిక సమాచారం. ఈమేరకు ఎస్పీ డా. వినీత్ భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా జిల్లా ఎస్పీ డా. వినీత్ పోలీ సులతో కేంద్ర హెూం మంత్రి పర్యటించే ప్రాంతా ల్లో భద్రతా చర్యలపై ముందస్తు ప్రణాళి క ను రూపొం దించారు. అలాగే ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక పోలీసు భద్రత బందం ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే బూర్గంపాడు మండలంలోని సారపాక ఐటీసీ పిఎస్పిడి హెలి ప్యాడ్ నుంచి భద్రాచలం రామాలయం వరకు ట్రయల్ రన్ ను శనివారం నిర్వహించారు. ఈ క్రమంలో హెూం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన సమయాభావం వలన షెడ్యూల్ మారటం తో భద్రాచలం పర్యటన రద్దయినట్లు అధికార వర్గాలు పేర్కొన్నారు.

ఈ పర్యటన ఖమ్మం వరకు పరిమితం చేస్తూ అధికా రిక ప్రకటన వెలువ డింది. గతంలోనూ అమిత్ షా పర్యటన భద్రాచలం రావాల్సి ఉండగా గుజరాత్ లో వరదల నేపథ్యలో ఆ పర్యటన ఆనాడు రద్ద య్యింది. అదేవిధంగా సమయా భావం వల్ల ఆదివారం సారపాక ,భద్రాచలం ప్రాంతాల్లో పర్యటించనున్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన మరోసారి రద్దయింది.

ఉద్యోగుల జీతభత్యాల బుక్‌లెట్ ఆవిష్కరించిన ఎంఎన్.రెడ్డి



నవతెలంగాణ-కొత్తగూడెం

రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసుకున్న సందర్భంగా ఉద్యోగులకు వచ్చే జీతబత్యాల, లాభ, నష్టాల గురించి తెలిపే బుక్‌లెట్‌ను సీనియర్ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం.ఎన్.రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టి ఎస్ఆర్‌టిసి స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో అధ్యయనము చేసి కార్మికులకు లాభనష్టాలను తెలుసుకొని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉద్యోగులకు రావలసిన బెన్ఫిట్‌ల గురించి రాష్ట్ర ఎస్‌డబ్ల్యూఎఫ్ కమిటీ ఒక బుక్ లెట్‌ను తయారు చేయడం అభినందనీయమన్నారు. ఆ బుక్లెట్‌ను డిపో పరిధిలోని కార్మికులకు, ఉద్యోగులకు అందజేశారు. ఈ కార్యక్రమములో డిపో కార్యదర్శి వి.జాకబ్, సీనియర్ ఎస్‌డబ్ల్యూ నాయకులు రాములు,డిపో కార్మికులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో కోటి వృక్షార్చన

నవతెలంగాణ-దుమ్ముగూడెం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న ఒకరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తపెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో హరితహారం నిర్వహించారు. ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పిటిసి తెల్లం సీతమ్మ చేతుల మీదుగా వివిధ రకాలకు చెందిన వెయ్యి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, ఈజిఎస్ ఏపీవో సుకన్య, ఈసీ హరినాథ్, సర్పంచ్ గుండి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలి

- అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి.పద్మ డిమాండ్

నవతెలంగాణ-కొత్తగూడెం

అంగన్వాడీ సంఘాలకు ఐసీడీఎస్ మంత్రి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి.పద్మ డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ (యూనియన్) అంగన్వాడీ జిల్లా కమిటీ సమావేశం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి జి.పద్మ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పైన పునరాలోచించాన్నారు. లేదంటే పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించింది. టీచర్లకు రూ.1ఒక లక్ష, హెల్పర్లకు రూ.50 వేలు, ఆసరా పెన్షన్, మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మారుస్తామని ప్రకటించింది. ఇందులో రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పైన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని, మినీ సెంటర్స్‌ను మెయిన్ సెంటర్స్‌గా మార్చడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వెంటనే సర్క్యులర్ ఇవ్వాలన్నారు. ఇది ఆగస్టు 18న అంగన్వాడి సంఘాలతో జరిగిన జాయింట్ మీటింగ్‌లో మంత్రి చెప్పిన అంశాలకు పూర్తిగా భిన్నంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అధ్యక్షులు సహాయ కార్యదర్శిలు, కృష్ణవేణి, సావిత్రి, ఫాతిమా, శ్రీదేవి, వెంకటరమణ, భవాణి, సుమలత తదితరులు పాల్గొన్నారు.



ముంపు బాధితులకు ప్రత్యామ్నాయం చూపించాలి

60 కుటుంబాలు సీపీఐ(ఎం)లో చేరిక

- సాదరంగా ఆహ్వానించిన పార్టీ నాయకులు

నవతెలంగాణ-చర్ల

సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం వలన ముంపు గురవుతున్న నిరుపేదలకు ప్రత్యామ్నాయ ఇంటి జాగాలను చూపించాలని సీపీఐ(ఎం) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మెరకు మండల పరిధిలోని ఆనంద్ కాలనీలో సాధారణ సమావేశం ఏర్పాటు చేసి నాయకులు పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీలోకి 60 కుటుంబాలు చేరారు. వారికి పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పామర్ బాలాజీ అధ్యక్షత వహించారు. ఈ సభలో కనకయ్య, మచ్చా, నాయకులు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ అవిశ్రాంతంగా పోరాడుతుందని గుర్తు చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీపీఐ(ఎం) పనిచేస్తుందని పేర్కొన్నారు. వరద ముంపు బాధితులైన తదితర గ్రామాల ప్రజలకు గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీతమ్మ సాగర్ వలన కోరగడ్డ ప్రాంతంలో పోడు కొట్టుకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు అన్యాయం జరిగిందని ఆనంద కాలనీ ప్రజలకు భూమి లేకుండా పోయినదని ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. దళిత బంధు, బీసీ బందు, మైనారిటీ రుణ సహాయాల్లో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వీటి మీద సమగ్ర విచారణ జరపాలని పార్టీ డిమాండ్ చేసింది. గ్రామల్లో గృహలక్ష్మి పథకం సాధించేందుకు పోరాడుతామని సర్పంచ్ సత్తిబాబు, ధనమ్మ వెంకటేశ్వర్లు, మహిత కృష్ణ, కురసం రాంబాబు, తదితరుల నాయకత్వంలో గ్రామాల నుంచి 60 కుటుంబాలు పార్టీలో చేరినట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, పార్టీ జిల్లా కమిటీ భ్యులు రేపాకుల శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్, పార్టీ మండల కమిటీ సభ్యులు పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి, శ్యామల వెంకట్, బందేల చంటి, కృష్ణ, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.